
శ్రీ శంకరాచార్య విరచిత

దక్షిణామూర్తి వర్ణమాలా స్తోత్రమ్


శ్రీరస్తు

- భావార్థముతో -

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ దక్షిణామూర్తి వర్ణమాలా స్తోత్రమ్

- భావార్థముతో -

ఈ స్తోత్రము నందలి ప్రతి శ్లోకంలోని మొదటి అక్షరములు వరుసగా చేర్చినచో
" ఓం నమో భగవతే దక్షిణామూర్తయే మహ్యం మేధాం ప్రజ్ఞా ప్రయచ్ఛ స్వాహా "
అను దక్షిణామూర్తి మహా మంత్రమగును.

01. ఓమిత్యేతదృస్య బుద్ధైర్నామగృహీతం
యద్భాసేదం భాతి సమస్తం వియదాది।
యస్యాజ్ఞాతః స్వస్వపదస్థా విధిముఖ్యా
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

ఓంకారనామముతో పండితులచే పిలువబడువాడు - తన కాంతిచే ఆకాశము మొదలైన సమస్త ప్రపంచమును ప్రకాశింప చేయువాడు - తన ఆజ్ఞచే బ్రహ్మ మొదలైన వారిని వారి వారి పదవులలో నిలుపు చున్నవాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

02. నమ్రాంగాణాం భక్తిమతాం యః పురుషార్థాన్
దత్వా క్షిప్రం హన్తి చ తత్సర్వవిపత్తీః।
పాదాంభోజాధస్తనితాపస్మృతిమీశం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

భక్తులకు ధర్మార్థ కామ మోక్షముల నొసగి వారి ఆపదలన్నిటినీ వెనువెంటనే పోగొట్టువాడు - భక్తుల అజ్ఞానమును పారద్రోలువాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

03. మోహధ్వస్త్యై వైణికవైయాసికిముఖ్యాః
సంవిన్ముద్రాపుస్తకవీణాక్షగుణాన్యమ్।
హస్తాంభోజైర్బిభ్రతమరాధితవన్తః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

నారదుడు, శుకుడు మొదలైన మహర్షులు తమ అజ్ఞానమును పోగొట్టు కొనుటకై జ్ఞానముద్ర, పుస్తకము, వీణ, జపమాలలను నాలుగు చేతులలో ధరించిన ఏ స్వామిని ఆరాధించినారో అట్టి దేవుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

04. భద్రారూఢం భద్రదమారాధయితౄణాం
భక్తిశ్రద్ధాపూర్వకమీశం ప్రణమన్తి।
ఆదిత్యా యం వాంఛితసిద్ధ్యై కరుణాబ్ధిం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

వృషభవాహనుడు, తన నారాధించువారికి మంగళముల నొసగువాడు, తమ కోరికలు తీరుటకై దేవతలచేత కూడ భక్తి శ్రద్ధలతో నమస్కరింపబడు కరుణాసముద్రుడు, - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

05. గర్భాన్తస్థాః ప్రాణిన ఏతే భవపాశ
చ్ఛేదే దక్షం నిశ్చితవన్తః శరణమ్ యమ్।
ఆరాధ్యాంఘ్రిప్రస్ఫురదంభోరుహయుగ్మం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

పరమాత్మ గర్భమునందున్న సమస్త ప్రాణులు తమ సంసార బంధమును ఛేదించుటకు ఏ స్వామిని సమర్థునిగా నిశ్చయించినారో అట్టిదేవుని పాద పద్మములను పూజించి - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

09. వక్త్రం ధన్యాః సంసృతివార్ధేరతిమాత్రాత్
భీతాః సన్తః పూర్ణశశాంకద్యుతి యస్య।
సేవన్తేధ్యాసీనమనన్తం వటమూలం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

అంతులేని సంసారసముద్రమును దాటలేక భయపడువారు ఏస్వామి యొక్క పూర్ణచంద్రుని వంటి ముఖమును చూచి ధన్యులై మర్రిచెట్టుక్రింద కూర్చున్న ఆయనను సేవించుచున్నారో, అట్టి దేవుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

10. తేజఃస్తోమైరంగద సంఘట్టిత భాస్వన్
మాణిక్యోత్థైర్భాసితవిశ్వోరుచిరైర్యః।
తేజోమూర్తిం ఖానిలతేజః ప్రముఖాబ్ధిం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

తాను ధరించిన ఆభరణములలోని మాణిక్య కాంతులచే లోకము లన్నింటినీ ప్రకాశింప చేయుచున్నవాడు - ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి మొదలైన వాటికి నిలయమైనవాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

11. దధ్యాజ్యాదిద్రవ్యకకర్మాణ్యఖిలాని
త్యక్త్వా కాంక్షాం కర్మఫలేష్వత్ర కరోతి।
యజ్జిజ్ఞాసాం రూపఫలార్థీ క్షితిదేవః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

పండితుడు కర్మఫలమును విడచి ఏదేవుని తత్త్వమును తెలుసుకోవలెనను కోరికలతో అభిషేకము, హోమము, మొదలైన సత్కర్మలను చేయుచున్నాడో అట్టి దేవుడు – ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

12. క్షిప్రం లోకే యం భజమానః పృథుపుణ్యః
ప్రధ్వస్తాధిః ప్రోఝ్జితసంసృత్యఖిలార్తిః।
ప్రత్యగ్భూతం బ్రహ్మ పరం సన్రమతే చ
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

ఏ స్వామిని పూజించిన మానవుడు మిక్కిలి పుణ్యవంతుడై ఈ లోకము నందలి సమస్త దుఃఖములనుండి విముక్తుడై పరబ్రహ్మానందమును అనుభవించు చున్నాడో అట్టి దేవుడు – ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

13. ణానేత్యేవం యన్మనుమధ్యస్థితవర్ణాన్
భక్తాః కాలే వర్ణగృహీత్యై ప్రజపన్తః।
మోదన్తే సంప్రాప్తసమస్తశ్రుతితన్త్రాః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

భక్తులు ఏ దక్షిణామూర్తి మహామంత్రము మధ్యలో ఉన్న వర్ణములను " ణా " అని " న " అని సమయానుగుణంగా జపించుచూ సమస్తవేద రహస్యములను తెలుసుకొని ఆనందించుచున్నారో అట్టి దేవుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

14. మూర్తిశ్ఛాయానిర్జితమందాకినికుంద
ప్రాలేయాంభోరాశిసుధాభూతి సురేభా।
యస్యాభ్రాభాహాసవిధౌ దక్షశిరోధిః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

గంగ, మల్లె, మంచు, సముద్రములోని అమృతము, విభూతి, ఐరావతము వీటి నన్నిటినీ మించిన తెల్లని శరీరము కలవాడు - తన నవ్వుచే దక్షప్రజాపతి ముఖమును నల్లని మబ్బువలే కాంతిహీనముగా చేయువాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

15. తప్తస్వర్ణచ్ఛాయజటాజూటకటాహ
ప్రోద్యద్వీచీవల్లివిరాజత్సురసింధుమ్।
నిత్యం సూక్ష్మం నిత్యనిరస్తాఖిలదోషం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

బంగారువన్నె కల జటాజూటమందు ఎగసిపడుచున్న గంగను ధరించినవాడు - నిత్యమైనవాడు - సూక్ష్మస్వరూపుడు - సమస్త దోషములను తొలగించువాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

16. యేన జ్ఞాతేనైవ సమస్తం విదితం స్యాత్
యస్మాదన్యద్వస్తు జగత్యాం శశశృఙ్గమ్।
యం ప్రాప్తానాం నాస్తి పరం ప్రాప్యమనాదిం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

ఏ స్వామిని గురించి తెలుసుకొన్నచో సమస్తము తెలియబడునో – ఎవని కంటే వేరైనది ఈ ప్రపంచమునందేదీ లేదో – ఎవనిని పొందినవారికి వేరే పొందవలసినదేదీ ఉండదో – అనాదియైనవాడు – ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

17. మత్తో మారో యస్య లలాటాక్షిభవాగ్ని
స్ఫూర్జత్కీలప్రోషితభస్మీకృతదేహః।
తద్భస్మాసీద్యస్య సుజాతః పటవాసః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

మదించిన మన్మథుని తన మూడవ కంటినుండి ఉద్భవించిన అగ్ని జ్వాలలచే దహించి – ఆ బూడిదను శరీరముపై పూసుకున్నవాడు – ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

18. హ్యంభోరాశౌ సంసృతిరూపే లుఠతాం తత్
పారం గన్తుం యత్పదభక్తిర్దృఢనౌకా।
సర్వారాధ్యం సర్వగమానన్దపయోధిం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

సంసార సముద్రమునందు కొట్టుకుపోవుచున్న జనులు దరిజేరుటకు దక్షిణామూర్తి పాదములపై భక్తియే ధృఢమైన నౌక - అందరిచే ఆరాధింపబడువాడు, అంతటా ఉన్నవాడు, ఆనందసముద్రుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

19. మేధావీ స్యాదిన్దువతంసం ధృతవీణం
కర్పూరాభం పుస్తకహస్తం కమలాక్షమ్।
చిత్తే ధ్యాయన్యస్య వపుర్ద్రాన్నిమిషార్ధం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

తలపై చంద్రుని అలంకరించుకున్నవాడు - వీణను ధరించినవాడు - కర్పూరము వంటి వర్ణము కలవాడు - పుస్తకమును పట్టుకున్నవాడు - కమలములవంటి కన్నులు కలవాడు అగు ఏ స్వామిని అర్ధ నిముషమైననూ ధ్యానించి మానవుడు మేధావియగునో అట్టి దేవుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

20. ధామ్నాం ధామ ప్రౌఢరుచీనాం పరమం యత్
సూర్యాదీనాం యస్య స హేతుర్జగదాదేః।
ఏతావాన్యో యస్య న సర్వేశ్వరమీడ్యం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

గొప్ప కాంతిగల సూర్యుడు మొదలైనవారిని సైతం ప్రకాశింప చేయువాడు - ప్రపంచమును సృష్టించువాడు - సమస్త జగత్తును పాలించువాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

21. ప్రత్యాహారప్రాణనిరోధాదిసమర్థైః
బక్తైర్ధాన్తైః సంయతచిత్తైర్యతమానైః।
స్వాత్మత్వేన జ్ఞాయత ఏవ త్వరయా యః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

ప్రత్యాహారము, ప్రాణాయామము మొదలైనవి చేయువారు, భక్తులు, ఇంద్రియములను జయించువారు, స్థిరచిత్తులు, యోగులు అగువారికి తమయందే కనబడుచున్నవాడు – ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

22. జ్ఞాంశీభూతాన్ప్రాణిన ఏతాన్ఫలదాతా
చిత్తాన్తఃస్థః ప్రేరయతి స్వే సకలేపి।
కృత్యే దేవః ప్రాక్తనకర్మానుసరః సం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

పరమాత్మ యొక్క అంశలైన జీవుల మనస్సునందుండి, వారి పూర్వకర్మలననుసరించి ఫలితముల నిచ్చుచూ మోక్షము పొందు ప్రయత్నమునకై ప్రేరేపించువాడు – ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

23. ప్రజ్ఞామాత్రం ప్రాపితసంవిన్నిజభక్తం
ప్రాణాక్షాదేః ప్రేరయితారం ప్రణవార్థమ్।
ప్రాహుః ప్రాజ్ఞా యం విదితానుశ్రవతత్త్వాః
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

వేద తత్త్వముల నెరిగిన పండితులు --- జ్ఞానస్వరూపుడు - తన భక్తులకు జ్ఞానమును ప్రసాదించువాడు - ప్రాణములను, ఇంద్రియములను ప్రేరేపించువాడు - ఓంకారమునకు అర్థమైనవాడు - అని ఏ స్వామిని ప్రశంసించెదరో - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

24. యస్యాజ్ఞానాదేవ నృణాం సంసృతిబన్ధో
యస్య జ్ఞానాదేవ విమోక్షో భవతీతి।
స్పష్టం బ్రూతే వేదశిరో దేశికమాద్యం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

దక్షిణామూర్తియే ఆదిగురువని - ఆయనను తెలుసుకొనక పోవుట వలననే మానవులకు సంసార బంధము లేర్పడుచున్నవని - ఆయను తెలుసుకున్నంతనే మోక్షము కలుగునని వేదాంతము స్పష్టముగా చెప్పుచున్నది - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

25. ఛన్నేవిద్యారూపపటేనైవ చ విశ్వం
యత్రాధ్యస్తం జీవపరేశత్వమపీదమ్।
భానోర్భానుష్వంబువదస్తాఖిలభేదం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

ఎడారిలో సూర్యకిరణములే నీరుగా కనబడును. అట్లే దక్షిణామూర్తి అవిద్యా రూపమైన వస్త్రముచే కప్పబడినప్పుడు ప్రపంచము, జీవుడు, పరమాత్మ అని భాసించును - ఏ దోషములు లేనివాడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

26. నాపస్వప్నౌ జాగ్రదవస్థాపి న యత్ర
ప్రాణశ్చేతః సర్వగతోయః సకలాత్మా।
కూటస్థో యః కేవలసచ్చిత్సుఖరూప
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

సర్వ వ్యాపియగు పరమాత్మకు గాఢనిద్ర, స్వప్నావస్థ, జాగ్రదావస్థలు లేవు.- ప్రాణము, చిత్తములు లేవు. - సత్యము, జ్ఞానము, ఆనందములు తన స్వరూపముగా ఉన్న కూటస్థుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.


27. హాహేత్యేవం విస్మయమీయుర్మునిముఖ్యా
జ్ఞాతే యస్మిన్ స్వాత్మతయానాత్మవిమోహః।
ప్రత్యగ్భూతే బ్రహ్మణి యాతః కథమిత్థం
తం ప్రత్యఞ్చం దక్షిణవక్త్రం కలయామి॥

పరబ్రహ్మ జ్ఞానము కలిగినంతనే, ఆత్మకానిదానిని ఆత్మగా భావించు తమ అజ్ఞానము నశించిపోయినదే! ఆహా! అని మునువరులు ఏస్వామిని దర్శించి ఆనందించెదరో అట్టి దేవుడు - ఈ ప్రపంచము కంటే వేరుగా ప్రకాశించు చున్నవాడగు దక్షిణామూర్తిని సేవించు చున్నాను.

28. యైషా రమ్యైర్మత్తమయూరాభిధవృత్తైః
ఆదౌ క్లుప్తా యన్మనువర్ణై ర్మునిభంగీ।
తామేవైతాం దక్షిణవక్త్రః కృపయాసౌ
వూరీకుర్యాద్దేశికసమ్రాట్ పరమాత్మా॥

దక్షిణామూర్తి మంత్రములోని అక్షరములు ప్రతి శ్లోకమునకు మొదటి ఉంచి, "మత్త మయూర వృత్తము" నందు రచించబడిన ఈ స్తోత్రము ఆ స్వామి యొక్క భంగిమను తెలియజేయుచున్నది. - గురుసామ్రాట్టు, పరమాత్మ యగు దక్షిణామూర్తి ఈ స్తోత్రము దయతో అంగీకరించుగాక!

– – ఇతి " శ్రీ శంకరాచార్య విరచిత "
" శ్రీ దక్షిణామూర్తి వర్ణమాలా స్తోత్రమ్ " సంపూర్ణమ్ – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)